విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 18, అక్టోబరు 2025

బస్సు నడపాలని విద్యార్థుల ఆందోళన

విశాలాంధ్ర-ఉరవకొండ: తమ గ్రామాలకు ఉరవకొండ డిపో నుంచి ఆర్టీసీ బస్సులు నడపాలని డిమాండ్ చేస్తూ పలు గ్రామాలకు చెందిన ఇంటర్ పాలిటెక్నిక్ ఐటీఐ కళాశాలల విద్యార్థులు శుక్రవారం ఆర్టీసీ డిపో ముందు నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్తూరు, హెూన్నూరు, గోవిందవాడ బొల్లనగుడ్డం గ్రామాలకు చెందిన విద్యార్థులు మాట్లాడుతూ ఉరవకొండ నుంచి తమ గ్రామాలకు గతంలో బస్సు సౌకర్యం ఉండేదని ప్రస్తుతం ఆసౌకర్యం లేకపోవడంతో తాము కళాశాలలకు రావడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై ఆర్టీసీ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని ఆందోళన చెందారు. ఇప్పటికైనా తమ గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. బస్టాండ్‌లోకి బయట నుంచి బస్సులు రాకుండా విద్యార్థులు అడ్డుకున్నారు. ఎట్టకేలకు ఆర్టీసీ అధికారులు బస్సులు నడపడానికి హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు.

నాన్న జ్ఞాపకార్థంగా ఆర్‌వో ప్లాంట్ వితరణ

విశాలాంధ్ర-శెట్టూరు: మండల పరిధిలో బచ్చేహళ్లి గొల్లలదొడ్డి ప్రాథమిక పాఠశాలకు చింతర్లపల్లి గ్రామానికి చెందిన కీర్తిశేషులు ధనుంజయ జ్ఞాపకార్థంగా వారి కుమారుడు బసవరాజు రూ.25 వేలు విలువచేసే నీటి శుద్ధి చేసే మిషన్‌ను పాఠశాల విద్యార్థులకు కోసం వితరణ ఇచ్చాడ. బసవరాజు మాట్లాడుతూ "బాగా చదవాలంటే మంచి ఆరోగ్యం అవసరం చాలా రకాలైన ఆరోగ్య సమస్యలు నీటి ద్వారానే వస్తున్నాయి మంచినీరు ఉంటే మంచి ఆరోగ్యం ఉంటుంది. అనం తరం పాఠశాల విద్యార్థులు బసవరాజును ఘనంగా సన్మానిం చారు పాఠశాల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈరన్న ఉపాధ్యాయుడు మంజునాథ్, పాఠశాల యాజమాన్య కమిటీ ఛైర్మన్ రాజన్న, గ్రామస్తులు చిత్తయ్య, కుమార్, బాలయ్య, రాఘవ, సునీత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చాబాల గ్రామంలో వీధి దీపాలు ఏర్పాటు

విశాలాంధ్ర-ఉరవకొండ: వజ్రకరూరు మండలం చాబాల గ్రామ పంచాయతీలో సర్పంచ్ మల్లెల జగదీష్ ఆధ్వర్యంలో శుక్రవారం వీధి దీపాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ జగదీష్ మాట్లాడుతూ గ్రామంలో విద్యుత్ దీపాలు వెలగనిచోట గ్రామ పంచాయతీ నిధులతో కొత్త బలుపులను ఏర్పాటు చేశామన్నారు. రాత్రి వేళల్లో గ్రామంలో ప్రజలుకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా వీధుల్లో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

పశుసంపదను కాపాడుకోవాలి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: తమ ఆర్థిక పరిపుష్టికి తోడ్పడుతున్న పశు సంపదను రోగాల బారి నుంచి కాపాడుకోవాల్సిన బాధ్యత పాడి రైతులపై ఉందని అనంతపురం జిల్లా పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకుడు ప్రేమ్ చంద్ సూచించారు. రాష్ట్రీయ గోకుల్ మిషన్, పశు గణాభివృద్ధి సంస్థల ఆధ్వర్యంలో బొమ్మనహాళ్ మండలంలోని బొమ్మనహాళ్ పశు వైద్యశాలలో అధికారులు శుక్రవారం పాడి పశువుల్లో గర్భకోశ వ్యాధులకు ఉచిత చికిత్సా శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కర్షకులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారులు వెంకటేష్, లక్ష్మీ శైలజ, వెంకటరమణ, శ్రీకాంత్, వెంకట్ రెడ్డి, మన్మోహన్ రెడ్డిలు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు ఇవ్వాలి

విశాలాంధ్ర-గుంతకల్లు: స్థానిక ప్రభుత్వ హాస్పిటల్‌లో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు నాలుగు నెలలు జీతాలు వెంటనే ఇవ్వాలి అని సీఐటీయూ పట్టణ ప్రధాన కార్యదర్శి సాకే నాగరాజు అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెంట్ జయవర్ధన్‌కి వినతి పత్రం అందజేశారు. అనంతరం నాగరాజు మాట్లాడుతూ హాస్పిటల్ 100 పడకల నుండి 200 పడకల వరకు అభివృద్ధి చెందడం జరిగింది. కానీ కార్మికుల సంఖ్య మాత్రం పెరగడం లేదనీ అన్నారు. ఉన్న కార్మికులు పని ఒత్తిడి అనారోగ్యాలు గురవుతున్నారు. వెంటనే కార్మికులు అదనంగా తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులకు రక్షణ కల్పించాలని కనీసం వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సుజాత,రాజు,రాము పాల్గొన్నారు.

సాంకేతిక యుగానికి కోడింగ్ పునాది

విశాలాంధ్ర - జేఎన్టీయూ ఏ: సాంకేతిక యుగానికి కోడింగ్ పునాది అని ఐబీఎం టీం లీడ్ నిపుణుడు వినయ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం అనంతలక్ష్మీ ఇంజనీరింగ్ కళాశాలలో కోడింగ్ ప్రాముఖ్యతపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. కోడ్ క్రాఫ్టర్స్ క్లబ్‌ను ప్రారంభించి క్లబ్ యొక్క లోగో, పోస్టర్‌ను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సృజనాత్మకతను, సమస్య పరిష్కార నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవచ్చని పేర్కొన్నారు. కోడింగ్ లో మొబైల్ యాప్‌లు, వెబ్‌సైట్లు, గేమ్‌లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి టెక్నాలజీలను అభివృద్ధి చేయవచ్చని, భవిష్యత్తులో ప్రతి రంగంలోనూ కోడింగ్ పరిజ్ఞానం అవసరం అవుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాంగణ నియామకాల ,నైపుణ్యాభివృద్ధి సంచాలకులు డా. ఏం.సురేంద్ర నాయుడు మాట్లాడుతూ సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్, డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ వంటి రంగాల్లో కోడింగ్ పరిజ్ఞానం ఉన్నవారికి బహుళజాతి కంపెనీలలో విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని తెలిపారు, విద్యార్థులు వారి అంతిమ లక్ష్యాన్ని చేరుకోవడానికి కోడింగ్ క్లబ్‌ను ఎలా ఉపయోగించుకోవాలో వివరించారు. ఈ కార్యక్రమంలో నైపుణ్యాభివృద్ధి విభాగం ఫ్యాకల్టీ కోఆర్డినేటర్‌లు వి.యస్. కీర్తన, శృతిలో ఉదయ స్వప్న, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మద్యం సేవించి వ్యక్తి మృతి

విశాలాంధ్ర-తాడిపత్రి: మద్యం సేవించి వ్యక్తి మృతి చెందినట్లు సీఐ శివగంగాధర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని భోగసముద్రం గ్రామపంచాయతీలోని సుగుణ స్పాంజ్ ఐరన్ ఫ్యాక్టరీలో కాంట్రాక్ట్ డైలీ లేబర్ కింద పనిచేసే ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన రప్పటి కుమారుడు నిషాద్ వయస్సు (34) అనే అతను సుగుణ స్పాంజ్ ఐరన్ ఫ్యాక్టరీలో డైలీ లేబర్ కింద గత 5 నెలల నుండి పనిచేస్తున్నారు. నిన్నటి రాత్రి బుగ్గ వద్ద మద్యం అతిగా సేవించి మద్యం మత్తులో క్రిందపడి రాత్రి తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకొని, తిరిగి ప్లాంట్ కి వెళ్ళి నిద్రపోయాడు. తెల్లవారుజామున టిఫిన్ తిని ఒళ్ళు నొప్పులు వస్తున్నాయని స్నేహితులతో చెప్పి అపస్మారక స్థితిలోకి వెళ్లి చనిపోయినాడు. దీనిపై కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నామని తెలిపారు.

చేనేత అధ్యయన యాత్ర

విశాలాంధ్ర - అనంతపురం రూరల్ : కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయించి, చేనేత పరిశ్రమను కాపాడాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 24, 25 తేదీల్లో "చేనేత అధ్యయన యాత్ర"ను నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి గోవిందు తెలిపారు. శుక్రవారం అనంతపురం సీపీఐ జిల్లా కార్యాలయంలో వారు పత్రికా సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చేనేత రంగం ప్రస్తుతం తీవ్రమైన సంక్షోభంలో ఉందని, మిల్లు యజమానుల అనుకూల విధానాలు, ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా నేతన్నలు అప్పుల్లో కూరుకుపోయి ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి నెలకొన్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ధర్మవరం పట్టణంలో ఇటీవల అప్పులపాలై ఆత్మహత్య చేసుకున్న చేనేత కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం ఇప్పటికీ ఎటువంటి భరోసా ఇవ్వలేదని, మంత్రి సవిత స్వంత ఇలాకాలోనే జరిగిన ఈ ఘటనలపై ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని పేర్కొన్నారు. పవర్‌లూమ్ యాజమాన్యం అధిక ఉత్పత్తి చేసి మార్కెట్‌ను దెబ్బతీస్తున్నా ప్రభుత్వం ఎటువంటి నియంత్రణ చర్యలు తీసుకోకపోవడం వల్ల సంప్రదాయ చేనేత రంగం మరింత ఇబ్బందులకు గురవుతోందని తెలిపారు. ప్రభుత్వం చేనేత రిజర్వేషన్ యాక్టును కఠినంగా అమలు చేయాలని, ధర్మవరం పట్టణంలో ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసు ఏర్పాటు చేయాలని, నేతన్న నేస్తం రూ.25 వేల పథకాన్ని తక్షణం అమలు చేయాలని, చేనేత కార్మికులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, చేనేత పెన్షన్, ప్రత్యేక చేనేత బ్యాంకు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. చేనేత కార్మికులు ఐక్యమై పోరాటం చేయకపోతే ఈ రంగం పూర్తిగా కూలిపోతుందన్నారు. "చేనేతను రక్షించడం అంటే దేశీయ సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడటమే," అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేనేత జిల్లా కార్మిక సంఘం నాయకులు మధు, పుర్శోతమ్మ, రాధాకృష్ణ, రామ్మోహన్ నాయుడు, సూర్యనారాయణ తదితరాలు పాల్గొన్నారు.

వైసీపీ దుష్ప్రచారం

హంద్రీనీవా నీటిని పరిశీలించిన ఎమ్మెల్యే సునీత

విశాలాంధ్ర-రాప్తాడు: హంద్రీనీవా నీటిని కుప్పానికి తీసుకెళ్తున్నారని వైసీపీ దుష్ప్రచారం చేస్తోందని, రైతులు ఎవరూ ఇలాంటి ప్రచారాలను నమ్మవద్దని..అదే నిజమైతే ఇప్పుడు చెరువులకు నీళ్లు ఎలా వస్తున్నాయని ఎమ్మెల్యే పరిటాల సునీత నిలదీశారు. శుక్రవారం మండలంలోని యర్రగుంట గ్రామం సమీపంలో హంద్రీ - నీవా నీటితో పొంగి పొర్లుతున్న చెక్ డ్యాంను, పండమేరు వాగు ద్వారా అనంతపురం చెరువుకు వెళ్తున్న సాగునీటిని పరిశీలించారు. వాగు మధ్యలో నీటి ప్రవాహానికి అడ్డంకులు చూడాలన్నారు. ఎక్కడైన నీటి వృథా జరుగుతోంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో హంద్రీనీవా ద్వారా ఒక్క చెరువుకైనా అదనంగా నీరు అందించారా అంటూ ప్రశ్నించారు. నియోజకవర్గంలో అవకాశం ఉన్న ప్రతి చెరువుకు నీరు అందిస్తామన్నారు. జిల్లాకు పూర్తి స్థాయిలో నీరు ఇవ్వడంతోపాటు కింది ప్రాంతాలకు తీసుకెళ్తామన్నారు. ఇంకా ఎక్కువ చెరువులకు నీరు ఇవ్వాలని జలవనరుల శాఖ మంత్రిని కోరామన్నారు. డిసిఎంఎస్ చైర్మన్ నెట్టెం వెంకటేష్, కన్వీనర్ పంపు కొండప్ప, డీలర్ రాజారాం, నాయకులు ఆదినారాయణ, ఫీల్డ్ అసిస్టెంట్ రాము, రాజశేఖర్, శివ తదితరులు ఉన్నారు.

వృద్ధాశ్రమం కోసం రోడ్డుపై
జోలె పట్టిన స్టార్ ఫైట్ మాస్టర్స్

విశాలాంధ్ర - నార్పల : మండల పరిధిలోని కూరగాయనిపల్లి గ్రామంలో చెన్నకేశవ వృద్ధాశ్రమం నిర్వహణ కోసం శుక్రవారం సినీ ఫైట్ మాస్టర్స్ రామ్ లక్ష్మణ్ మండలంలో జోలె పట్టి చందాలు చేశారు. సినిమాల్లో స్టార్ హీరోలకు భారీ ఫైట్స్‌ను డిజైన్ చేసి ఈ సోదరులు రియల్ లైఫ్‌లో మాత్రం డిఫరెంట్‌గా ఉంటారు. సినిమా షూటింగ్స్‌కు బ్రేక్ దొరికిన ప్రతిసారి ఆధ్యాత్మిక చింతనలో ఉంటారు. సామాజిక సేవ చేస్తుంటారు.కానీ రియల్ లైఫ్‌లో వీరు చాలా సింపుల్‌గా ఉంటారు. వృత్తిపరంగా బాగానే సంపాదించే వీరిద్దరూ నార్పలో రోడ్డుపై జోలె పట్టి కనిపించటంతో సామాన్య జనాలు షాకయ్యారు. ఎందరో వద్దులకు ఆశ్రయమిస్తున్న చెన్నకేశవ ఆశ్రమం ఈ ఆశ్రమం గురించి రామ్ లక్ష్మణ్ మాస్టర్స్‌కి తెలిసింది. వెంటనే వారు అక్కడకు చేరుకుని నార్పలో జోలె పట్టి డబ్బులను కలెక్ట్ చేశారు.వచ్చిన డబ్బులకు మిగిలిన డబ్బులను తమ పాకెట్ నుంచి ఇచ్చి సహృదయతను చాటుకున్నారు. ప్రతి ఒక్కరు ఎంత సంపాదించమన్నది కాదు గొప్ప మనసుతో ఎంత దాతృత్వం చాటుకున్నామనేదే ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో గవ్వల శివశంకర్, కేఎల్‌ఎన్ ప్రసాద్, లక్ష్మీనారాయణ, విశ్వనాథ్ రెడ్డి కలవై, గంజిగుంట రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ నుంచి ఉపాధ్యాయుడిగా బాధ్యతలు

విశాలాంధ్ర-పామిడి: పామిడి పరిధిలోని గజరాంపల్లి గ్రామంలోని సహకార రైతు కుటుంబానికి చెందిన జంగం చిన్న పుల్లారెడ్డి కుమారుడు జంగం రవికుమార్ యాదవ్ పోలీస్ ఉద్యోగం చేస్తూ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన డీఎస్సీ పరీక్షలలో పాల్గొని ఉపాధ్యాయ ఉద్యోగాన్ని సాధించాడు. అక్టోబర్ 14 మంగళవారం గుంతకల్లు మండలంలోని వైటి చెరువు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల యందు ఉపాధ్యాయునిగా పదవి బాధ్యతలు చేపట్టారు. ఇందులకు స్నేహితులు బంధువులు గ్రామస్తులందరూ ఉపాధ్యాయుడు రవికుమార్ యాదవ్‌కు,కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు అభినందనలు తెలిపారు.

యువ పౌరుల ఆర్థిక విజ్ఞానాన్ని సాధించాలి

విశాలాంధ్ర - జేఎన్టీయూఏ : యువ పౌరులు ఆర్థిక విజ్ఞానాన్ని సాధించాలని సెక్యూరిటీ మార్కెట్ ట్రెనర్ బి.నాగార్జున పేర్కొన్నారు. మిట్స్‌లో సెక్యూరిటీ మార్కెట్,మ్యూచువల్ ఫండ్స్, స్టాక్ మార్కెట్, షేర్లపై ప్రొటెక్ట్ సెక్యూరిటీ సహకారంతో యువ పౌరుల ఆర్థిక విద్యపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం నిపుణులు మాట్లాడుతూ.. స్టాక్ మార్కెట్ రిస్క్ మేనేజ్మెంట్, నియంత్రణ, దీర్ఘకాలిక ప్రయోజనాలు, మార్కెట్ పరిస్థితులు, దేశ ఆర్థిక పురోగతిలో పెట్టుబడుల ప్రగతిత అంశాలపై వివరించారు. స్కూల్ మేనేజ్మెంట్ డాక్టర్ భాను శ్రీరెడ్డి, కోఆర్డినేటర్ డాక్టర్ ఈ.జ్ఞాన ప్రసన్న, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర-రాప్తాడు: రహదారి పైన వాహనాలు ప్రయాణించే వారు విధిగా భద్రత నిబంధనలు పాటించాలని అనంతపురం రూరల్ డీఎస్పి వెంకటేశ్వర్లు సూచించారు. జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలను విజయవంతం చేయాలని శుక్రవారం రాప్తాడులో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనాల్లో వెళ్లేవారు హెల్మెట్ ధరించకపోవడం, ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడం వల్ల ఏటా చాలా మంది వాహనదారులు రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారన్నారు. ఈ మేరకు ప్రజల్లో అవగాహన పెంచేందుకు రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తోందన్నారు. ట్రాఫిక్ రూల్స్‌ను చాలా మంది పాటించడంలేదన్నారు. కారు నడిపేటపుడు సీటు బెల్టు తప్పనిసరిగా ధరించాలని సూచించారు. కార్యక్రమంలో రాప్తాడు సీఐ శ్రీహర్ష, తదితరులు పాల్గొన్నారు.

కోటి సంతకాల సేకరణ

విశాలాంధ్ర-కణేకల్లు: కనేకల్ మండలం పరిధిలోని పూలచెర్ల గ్రామమునందు రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో మెడికల్ కాలేజీలు కట్టించారు. కొన్ని పూర్తి అయినాయి కొన్ని చివరి దశలో ఉన్నాయి, మెడికల్ కాలేజీలను ప్రైవేటు వ్యక్తులకు అప్పచెప్పాలని కూటమి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని ప్రైవేటీకరణ చేస్తే పేద విద్యార్థిని విద్యార్థులు నష్టపోతారని తెలిపారు. ఈ రచ్చబండ కార్యక్రమంలో గ్రామ కమిటీలను ఎన్నుకుని తర్వాత పేద ప్రజల విద్య వైద్యాన్ని రంగాన్ని కోల్పోతున్నారని అందుకే ఈ రచ్చబండ కార్యక్రమంలో కోటి సంతకాలు భాగంగా గ్రామంలో ప్రజల నుండి సంతకాల స్వీకరించి. వాటిని నియోజవర్గం ద్వారా జిల్లాకు పంపిచి అక్కడ నుండి గవర్నరకు కోటి సంతకాలతో ఉన్న ఈ అర్జీలను పంపుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్, గ్రామ సర్పంచ్ ఎంపీటీసీ అనుబంధ విభాగం సభ్యులు నల్లంపల్లి పుల్లంపల్లి వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

స్మశాన వాటిక కోసం స్థలం కేటాయించాలి

విశాలాంధ్ర - నార్పల : మండల కేంద్రంలో క్రైస్తవ స్మశాన వాటిక కోసం ప్రత్యామ్నయ స్థలం కేటాయించాలి అని పాస్టర్స్ అధ్యక్షులు శుక్రవారం తాహసిల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో తొమ్మిది ప్రార్థన మందిరాలు ఉన్న ప్రతి ఆదివారం దాదాపు 200 మంది హాజరవుతూ ఉంటారు. ఎవరైనా క్రైస్తవులు చనిపోతే ఇందు స్మశాన వాటికలో దహన సంస్కారాలు చేయడం జరుగుతుంది. ప్రత్యేకంగా క్రైస్తవులకు స్మశాన వాటిక ప్రత్యామ్నయ స్థలం మంజూరు చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ అధ్యక్షులు సదానందం, కార్యదర్శి డేవిడ్ పాల్ జాన్, మహారాజ్ ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్లల అభివృద్ధే దేశ ప్రగతికి సోపానం

విశాలాంధ్ర-అనంతపురం: ఆడపిల్లల అభివృద్ధే దేశ ప్రగతికి సోపానం " అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి పేర్కొన్నారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవ ,వారోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక డిఎం అండ్ హెచ్ ఓ కార్యాలయం ఆవరణం నుండి డాక్టర్ ఈ బి దేవి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ కార్యక్రమం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు సాగింది అనంతరం మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా డి యంఎచ్ఓ డాక్టర్ ఈబి దేవి మాట్లాడుతూ.... అంతర్జాతీయ బాలికల దినోత్సవము సందర్భంగా వారం రోజుల పాటు ఈ నెల 11,నుంచి 18, వరకు ఆడపిల్లలను కాపాడండి అను నినాదంపై వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆడపిల్లలకు సమాజంలో తమకు తాను రక్షించుకోవాలని రక్షణ పద్ధతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ నారాయణస్వామి , డాక్టర్ జయలక్ష్మి, కార్యాలయం ఏ ఓ గిరిజా మనోహర్ రావు,డెమో నాగరాజు,హెచ్ ఈ ఈ ఓ త్యాగరాజు, డిప్యూటీ హెచ్ఈఓ లు గంగాధర్, విజయ భాస్కర్, వెంకటేష్, కిరణ్ మరియు వివిధ కళాశాల నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

పట్టణ అభివృద్ధి చేయడంలో ఘోర విఫలం

విశాలాంధ్ర-గుంతకల్లు: పట్టణ అభివృద్ధి చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని వైసీపీ మున్సిపల్ వైస్ చైర్మన్‌పై నాయకులు మండిపడ్డారు. పట్టణంలో రోడ్లను, బళ్లారి ఫ్లైఓవర్ బ్రిడ్జిను కసాపురం ఫ్లైఓవర్ బ్రిడ్జిను వెంటనే నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని వైసీపీ, బీఎస్పీ, సీపీఐ (ఎమ్మెల్ న్యూ డెమోక్రసీ) ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక మున్సిపల్ ఆఫీస్ ముందు సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో నాల్గవ రోజు చేపట్టి నటువంటి దీక్షకు వైఎస్ఆర్సిపి, బీఎస్పీ పార్టీ, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీలు వారి సంపూర్ణ మద్దతు తెలపడం జరిగింది. వైసీపీ మున్సిపల్ వైస్ చైర్మన్ వై.నైరుతి రెడ్డి మాట్లాడుతూ గుత్తిలో ఎమ్మెస్ కాలేజ్ దగ్గర నుండి గుంతకల్ రోడ్‌లో బ్రిడ్జి నుంచి 5 కిలోమీటర్లు వరకు రోడ్లు విపరీతంగా గుంతలు ఉండడంతో వాహనదారులు కిందకు పడి ప్రాణాలు పోయే పరిస్థితి ఉందని కూటమి ప్రభుత్వంపై మండిపడ్డారు. గుంతకల్ పట్టణంలో బళ్లారి రోడ్డును ఫ్లై ఓవర్ బ్రిడ్జి, కసాపురం ఫ్లైఓవర్ బ్రిడ్జి, మైనార్టీ స్కూల్‌ను, చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ధర్మవరం గేట్ అండర్ బ్రిడ్జి శాంక్షన్ అయినది ఆ పనులు కూడా ఈ ప్రభుత్వం ఇంకా మొదలు పెట్టలేదని అని అన్నారు. సురేష్ మాట్లాడుతూ పట్టణంలో నెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని అన్నారు. రాధాకృష్ణ, పరశురాముడు మాట్లాడుతూ సీపీఐ తలపెట్టిన కార్యక్రమానికి అయినా ముందుండి వారితో పాటు పోరాడుతామని సీపీఐ చేస్తున్నటువంటి దీక్షకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, బీఎస్పీ నాయకులు జామి, లక్ష్మీదేవి, సుజాత, సీపీఐ (ఎమ్మెల్ న్యూ డెమోక్రసీ) నాయకులు తుర్కపల్లి రామాంజనేయులు, భాష, జిలాన్ తదితరులు పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యంతో వృధాగా హంద్రీనివా జలాలు

విశాలాంధ్ర- ఉరవకొండ: అధికారుల నిర్లక్ష్యం కారణంగా హంద్రీనీవా జలాలు వృధాగా పోతున్నాయని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి తెలిపారు. శుక్రవారం ఉరవకొండలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాగులపాడు లిఫ్ట్ ఇరిగేషన్ వద్ద సాంకేతిక సమస్యతో 8మోటర్లు పనిచేయకపోవడం వల్ల చాయాపురం గ్రామం వద్ద ఎస్కేప్ ఛానల్‌కు గండి కొట్టి అధికారులు నీటిని వృధాగా వదిలేశారని ఆయన ఆరోపించారు. కాలువకు గండి కొట్టడం వల్ల కాలువ గట్ల భద్రతకు ముప్పు ఏర్పడుతుందని ఆయన ఆరోపించారు. గత రెండు రోజులుగా హంద్రీనీవా జలాలు వృధాగా పోతున్నడంవల్ల సమీపంలోని పొలాల్లో రైతులు సాగుచేసిన పంటలకు ముప్పు వాటిల్లుందని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించాలని రాగులపాడు లిఫ్ట్ వద్ద ఏర్పడిన సాంకేతిక సమస్యలను తక్షణమే పరిష్కరించి చాయాపురం గ్రామం వద్ద ఎస్కేప్ ఛానల్‌కి కొట్టిన గండిని పూడ్చివేయాలన్నారు.

తహసీల్దార్ కార్యలయం ముట్టడిస్తాం

విశాలాంధ్ర - గుమ్మగట్ట : మండలంలోని కలుగోడు గ్రామం ఎస్సీ కాలనీలో రోడ్డు చాలా అధ్వానంగా ఉందని గతంలో ఎన్నోసార్లు నాయకులకు, అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఒక్కరూ కూడా మా గోడును పట్టించుకోలేదని ఎస్సీలుగా పుట్టడం మా పాపమా అని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు హరిగోపాల్ మండిపడ్డారు.ఎమ్మార్పీఎస్ సోదరులందరూ తరలిరావాలని పిలుపునిచ్చారు.

లింగ వివక్షతపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-తాడిపత్రి: పెద్ద పప్పూరు మండలంలోని నర్సాపురం హైస్కూల్లో ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయ కుమారి ఆధ్వర్యంలో లింగ వివక్షత పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ 2 ఓబులపతి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఓబుళపతి మాట్లాడుతూ సమాజంలో మహిళలను గౌరవించి అన్ని రంగాలలో సమానత్వం చూపినప్పుడే లింగ వివక్షత అరికట్టవచ్చని చెప్పారు. మహిళలు విద్యలో రాణించి ఉన్నత శిఖరాలకు ఎదిగి, ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగినప్పుడే మహిళలు అభివృద్ధి, తమ కుటుంబాలు కూడా అభివృద్ధి చెందుతాయి అన్నారు. అంతేకాకుండా మహిళలు బాల్య వివాహాలపై ప్రశ్నించినప్పుడే బాల్య వివాహాలు అరికట్టవచ్చని చెప్పారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ బాలికల దినోత్సవం సందర్భంగా ఈనెల 11వ తేదీ నుండి 18వ తేదీ వరకు బాల్య వివాహాలపై, లింగ వివక్షత మహిళలకు, విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమాలు హైస్కూల్లో నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెడ్మాస్టర్ సోఫియా స్కూల్ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫేక్ సర్టిఫికెట్లుపై విచారణ చేయాలి

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం పరిధిలో స్పోర్ట్స్ కోటాలో ఫేక్ సర్టిఫికెట్లుపై విచారణ చేపట్టి నిజాలను వెలుగులోకి తీసుకురావాలని ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి రమణయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం రిజిస్ట్రార్ రమేష్ బాబుకు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..2019-2020 ఇవ్వకుండా 2014- 15 సం..ఫేక్ సర్టిఫికెట్లను ఇచ్చారని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్పోర్ట్స్ సెలక్షన్ కమిటీ ఇష్టానుసారం టీములను నిర్వహణ చేశారని ఆరోపించారు. విశ్వవిద్యాలయంలో వ్యాయామ విభాగంలో క్రీడా సామాగ్రి విద్యార్థులకు అందుబాటులో లేని పరిస్థితి నెలకొన్నదన్నారు. యూనివర్సిటీ నాయకులు సాయి మహేష్, జగదీష్ నాయక్ ,మహేష్ బాబులు పాల్గొన్నారు.

బాలికల రక్షణ, విద్యే ప్రగతికి మార్గం

విశాలాంధ్ర-పామిడి: పామిడి మండలంలోని గజరాంపల్లి గ్రామ అంగన్వాడి కేంద్రంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం బాలికలకు, వారి తల్లిదండ్రులకు విస్తృత స్థాయి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సచివాలయ మహిళా పోలీస్ బాలికలకు రక్షణ, హక్కులు, భవిష్యత్తుపై దిశానిర్దేశం చేశారు.

వ్యవసాయ కార్మికులను ప్రభుత్వాలే ఆదుకోవాలి

విశాలాంధ్ర-తాడిపత్రి: వ్యవసాయ కార్మికులను ప్రభుత్వాలే ఆదుకోవాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బి. కేశవరెడ్డి, జిల్లా అధ్యక్షులు టి.రంగయ్య, జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి డి.పెద్దయ్య పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బి.కేశవరెడ్డి, టి.రంగయ్య మాట్లాడుతూ దేశంలో బికేఎంయు నాయకత్వాన, రాష్ట్రంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో భూ పోరాటాలు నిర్వహించి లక్షలాది ఎకరాల ప్రభుత్వ భూములను ప్రజలకు పంచిన పెట్టిన ఘనత బికేఎంయుకే దక్కుతుందన్నారు. దేశ ప్రజలకు ఆహార ఉత్పత్తులను పండిస్తున్న రైతాంగాన్ని, వ్యవసాయ కార్మికులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని అన్నారు. ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి వ్యవసాయ కార్మికుని మీద ఉందన్నారు. జిల్లాలో వ్యవసాయ కార్మిక సంఘం నిర్వహించే కార్యక్రమాలకు వ్యవసాయ కూలీలు పేద ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి నాగరంగయ్య,ఏపి వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షులు నారాయణరెడ్డి, గోపాలు పాల్గొన్నారు.

గర్భిణీలకు ఉచిత పౌష్టిక ఆహారం పంపిణీ

విశాలాంధ్ర-గుత్తి: పట్టణం ప్రభుత్వ ఆసుపత్రిలో గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆధ్వర్యంలో శుక్రవారం గర్భిణీ శుక్రవారం స్త్రీలకు ఉచిత పౌష్టిక భోజనంను పంపిణీ చేశారు. సందర్భంగా గుత్తి మండలం అనిగానిదొడ్డి గ్రామం చెందిన పెద్దోడ్డి సాగు నీటి సంఘము అధ్యక్షులు శ్రీ బాలం రామక్రిష్ణ యాదవ్ సహకారంతో ఉచిత భోజనంను కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎల్లప్ప టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విద్యారంగ సమస్యలకై బస్సు జాత

పత్రికా స్వేచ్ఛను హరిస్తే ఉద్యమాలే

విశాలాంధ్ర-నంబులపూలకుంట: కూటమి ప్రభుత్వం పత్రికా స్వేచ్ఛను హరిస్తూ మీడియా ప్రతినిధులు,కార్యాలయాలపై పోలీసులతో దాడులు చేయిస్తూ భయభ్రాంతులకు గురిచేయడం సరైన పద్ధతి కాదని, పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించరాదని మండల విలేకరుల బృందం తహసీల్దార్ దేవేంద్ర నాయక్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పాత్రికేయులు మాట్లాడుతూ కల్తీ మద్యం దందాకు సంబంధించి సాక్షి దిన పత్రికలో వచ్చిన కథనాలపై ఎడిటర్ ఆర్.ధనంజయ రెడ్డిపై కేసులు నమోదు చేయడంతో పాటు పదేపదే ఆయన చాంబర్‌కి వెళ్ళి గంటల తరబడి విచారణ చేయడం సరికాదని, సాక్షి యాజమాన్యం పట్ల పోలీసుల తీరును పాత్రికేయ రంగం తీవ్రంగా తప్పు పడుతోందన్నారు. పాత్రికేయులను ఇరకాటంలో పెట్టే విధంగా చేయడం సరికాదని వెలుగులోకి తెచ్చే మీడియాపై ఒత్తిళ్లు, బెదిరింపులు ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వార్తలు రాయడమే తమ బాధ్యత అని, ఎవరి అనుకూలం - ప్రతికూలం అనే తేడా లేకుండా నిజాన్ని ప్రజలకు చేరవేయడం మీడియా కర్తవ్యం అని తెలిపారు. సత్యాన్ని చెప్పే కలాన్ని మౌనం చేయాలనే ప్రయత్నాలు దారుణమని, పత్రికా స్వేచ్ఛను కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో అబ్దుల్ ఘని, ఫయాజ్ ఖాన్, నరసింహులు, ప్రభాకర్, బ్రహ్మయ్య,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

- జీవో నెంబర్ 107, 108 ,77 జీవోలను రద్దు చేయాలి
- ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో మౌలిక వసతులు కల్పించాలి
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్.షాబీర్ భాష

విశాలాంధ్ర - హిందూపురం : రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఇచ్ఛాపురం నుంచి హిందూపురం వరకు, ఈనెల 22వ తేది నుండి నవంబర్ 12వ తేది వరకు జరుగుతున్న బస్సు జాత జయప్రదం చేయాలని, శుక్రవారం పట్టణంలో ఏపీ ఎన్జీవో హోమ్ నందు గోడ పత్రికలు విడుదల చేయడం జశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్.షాబీర్ భాష, ఏఐఎస్ఎఫ్ జిల్లా నిర్మాణ బాధ్యులు వేమయ్య యాదవ్ మాట్లాడుతూ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి రాష్ట్రవ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఇచ్ఛాపురం నుంచి హిందూపురం వరకు జరుగుతున్న బస్సు జాతకు, విద్యార్థుల్లోకం పెద్ద ఎత్తున పాల్గొని జయ ప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పీపీపీ విధానాన్ని ప్రైవేటీకరణ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సత్య సాయి జిల్లా పెనుగొండ నియోజకవర్గంలో ఉన్న మెడికల్ కళాశాలను పీపీపీలో భాగంగా ప్రైవేటీకరణ చేయడానికి తక్షణమే నిర్మించు కోవాలని డిమాండ్ చేశారు. డిగ్రీ, ఇంజనీరి ంగ్ పీజీ, చదువుకున్న విద్యార్థులకు పెండిం గ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు రూ.6400 కోట్లు విడుదల చేయాలని, ప్రభుత్వ పాఠశాల విద్యను కాపాడాలి గత ప్రభుత్వం లో మూసి వేయబడ్డ పాఠశాలలను పున ప్రారంభించాలని, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల దోపిడీ అరికట్టి ఫీజు నియంత్రణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, పేద విద్యార్థులకు ఉన్నత చదు వుకున్న దూరం చేసే జీవో నెంబర్ 77రద్దు చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయంలో ఖాళీగా ఉన్న 3420 ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయాలని, ప్రభుత్వ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ హాస్టల్‌లో మౌలిక వసతులు కల్పించి పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు కాస్మోద్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రతి మండలంలో జూనియర్ కళాశాల నియోజకవర్గంలో డిగ్రీ, పాలిటెక్నిక్, ఐటిఐ కళాశాలలను ఏర్పాటు చేయాలన్నారు ప్రభుత్వ జూనియర్, డిగ్రీ విశ్వవిద్యాలయంలో విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న బస్సు జాతాలో భాగంగా, నవంబర్ 11తేదీన హిందూపురం పట్టణంలోకి రావడం జరుగుతుందని, విద్యార్థులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి, నరసింహమూర్తి, శేషం మహేంద్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు, చంద్ర శేఖర్, యశ్వంత్, తేజ,బన్ని, గణేష్ యాదవ్,కిరణ్,గణేష్, అజయ్, అశోక్, లోకేష్,ఎల్లాద్రి, తదితరులు పాల్గొన్నారు.

తరచూ తాగునీటి బోర్ కేబుల్ వైర్ చోరి

విశాలాంధ్ర - అగళి : మండలంలోని ఇరిగెపల్లి పంచాయతీ నందరాజన పల్లి త్రాగు నీటి బోర్వెల్‌కు అమర్చిన కేబుల్ వైర్ చోరీ చేసి స్టార్టర్‌ను దొంగలించడానికి దొంగలు ప్రయత్నించారని సర్పంచ్ లక్ష్మమ్మ లింగరాజు తెలిపారు. 20 మీటర్ కేబుల్‌ను దొంగలించి మోటార్ కాలిపోయేటట్టు దొంగలు చేసారన్నారు. కేబుల్ వైర్ చోరిచేయడం ఇది నాల్గవ సారి అని తెలిపారు. బోర్ బావి ఊరికి సుమారు 1కిలోమీటర్ల దూరం ఉండడం, రాత్రి సమయంలో (సింగిల్ పేస్) కరెంట్ ఉండక పోవడంతో చోరికి నిలయంగా మారిందన్నారు. పొలం దగ్గరికి రైతులేవారు రాకపోవడంతో దొంగలకు అవకాశంగా మారిందన్నారు.

శాశ్వత నీటి పరిష్కారం కోసం పర్యవేక్షణ

విశాలాంధ్ర-చిలమత్తూరు: చిలమత్తూరు పంచాయతీ బీసీ కాలనీలో పల్లె బాట కార్యక్రమంలో తాగునీటి సమస్యపై ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య దృష్టికి రావడంతో ప్రజలకు దాహార్తి తీర్చాలని ఉద్దేశంతో స్థానిక నాయకులకు ఆదేశాలు జారీ చేయడంతో శాశ్వత నీటి పరిష్కారం కోసం శుక్రవారం కాలనీలో మండల కన్వీనర్ శ్రీనివాస్, లక్ష్మీనారాయణ యాదవ్ పర్యవేక్షించి ఎక్కడెక్కడ పైప్ లైన్ అవసరము అవుతుందో అనే కోణంలో పరిశీలించారు. భవిష్యత్తులో నీటి సమస్య రాకుండా శాశ్వత పరిష్కారం కోసం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ చైతన్య, ఇంజనీర్ అసిస్టెంట్ లోకేశ్వరి, పంచాయతీ కన్వీనర్ భాస్కర్, నాయకులు క్రేన్ మల్లికార్జున,విశ్వనాథ్ రెడ్డి ,చంద్ర, ఆంజనేయులు, గౌస్, రఫిక్, గంగాధర్,రామంజి, కృష్ణమూర్తి గొల్లపల్లి శ్రీనివాస్ రెడ్డి, గోపి తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్యకర్తలను పరామర్శించిన మాజీ మంత్రి



విశాలాంధ్ర-రొద్దం: మాజీ మంత్రి మాల గుండ్లశంకర్ నారాయణ శంకర్ నారాయణ మండలంలో కొత్తూరు బూచాల మండలంలో కొత్తూరు బూచర్ల గ్రామాల్లో శుక్రవారం పర్యటించారు. వార్డ్ మెంబర్ వీఎం నారాయణ అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొంది వారి గృహంలో విశ్రాంతి తీసుకుంటుండగా ఆయన పరామర్శించారు. కొత్తూరు గ్రామానికి చెందిన వెంకటేష్ ఆరోగ్యం బాగాలేక వైద్యశాలకు వెళ్లి చికిత్స పొంది వారి గృహంలో విశ్రాంతి తీసుకుంటున్నగా మాజీమంత్రి పరామర్శించి వైకాపాఅండగా ఉంటుందని వారికి ధైర్యం చెప్పారు.

జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థినుల ఎంపిక



విశాలాంధ్ర-కదిరి టౌన్: కదిరి రూరల్ పరిధిలోని ఎరుకలవాండ్ల పల్లి సమీపంలో ఉన్న హరీష్ పాఠశాల విద్యార్థినులు జాతీయ స్థాయి గోల్ షూట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఎం.ఎస్. కిరణ్, గోల్ షూట్ బాల్ రాష్ట్ర కార్యదర్శి మనోహర్ రెడ్డి తెలిపారు. వారు మాట్లాడుతూ 9వ తరగతి చదువుతున్న శైలజ, హిమబిందు, ఆర్థిక ఈనెల 29 నుండి నవంబర్ 1వ తేదీ వరకు బీహార్ రాష్ట్రంలోని బిగుసరాయ్ జిల్లాలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. తమ పాఠశాల విద్యార్థినులు చదువుతో పాటు జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొనడం సంతోషదాయకమని, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. క్రీడాకారిణులకు శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు ప్రసన్న కుమార్‌కు వారు అభినందనలు తెలిపారు.

క్రీడలతోనే మానసిక ఆరోగ్యం



విశాలాంధ్ర -హిందూపురం : పట్టణంలోని సప్తగిరి కళాశాలలో కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ మేరా యువభారత్ (మై భారత్) ఆదర్శ యూత్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం క్లస్టర్ ఆఫ్ బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా వన్టౌన్ సిఐ కె. రాజగోపాల్, ఆదర్శ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు గుండ్లపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ క్రీడలతోనే మానసిక ఉల్లాసం, మానసిక ఆరోగ్యం సంభవిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వాలీబాల్ కబడ్డీ పరుగు పందెం పోటీలు నిర్వహించారు. ఈ క్రీడలలో గెలుపొందిన అభ్యర్థులకు మెమొంటో, సర్టిఫికెట్, మెడల్ అందజేశారు. సప్తగిరి కళాశాల ఏవో గంగిరెడ్డి, ఎంబి ఏ కళాశాల ప్రిన్సిపల్, నారాయణరెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మంజునాథ్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనాథ్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ ఉషారాణి తోపాటు మైభారత్ సభ్యులు సాయినాథ్ మరియు పెద్ద ఎత్తున అభ్యర్థులు పాల్గొన్నారు.

యువకుడు ఆత్మహత్య

విశాలాంధ్ర-బుక్కపట్నం: మండల పరిధిలోని బుచ్చయ్య గారి పల్లి గ్రామంలో చింతకాయల బాబు (43) అనే యువకుడు శుక్రవారం ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు బంధువులు తెలిపిన వివరాల మేరకు మృతుడు కియా పరిశ్రమలో పనిచేస్తుండేవాడని, ఆర్థిక సమస్యలతో పాటు, వ్యక్తిగత సమస్యలతో మనస్థాపం చెంది ఇంటిలో పురుగుల మందు తాగి అపస్మారకస్థితిలో ఉండగా గమనించిన బంధువులు గ్రామంలో ప్రథమ చికిత్స చేయించి మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు తెలిపారు. కాగా మృతునికి భార్య పిల్లలు కలరు. భార్య అరుణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై కృష్ణమూర్తి తెలిపారు.

ప్రశాంత వాతావరణంలో దీపావళి జరుపుకోవాలి

విశాలాంధ్ర-ధర్మవరం: ఈనెల 20వ తేదీన నిర్వహించుకునే దీపావళి పండుగను ప్రశాంతమైన వాతావరణంలో పండుగ జరుపుకోవాలని ఆర్డీవో మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు టపాసుల విక్రయదారులతో ఆర్డిఓ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహిస్తూ, పలు విషయాలను తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ టపాసుల విక్రయదారులు నియమ నిబంధ నలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు అని వారు హెచ్చరించారు. ప్రమాదా లు జరగకుండా బాధ్యతతో దుకాణదారులు మెలగాలని వారు సూచించారు.

క్రీడా మైదానాన్ని పరిశీలించిన ఆర్డీవో మహేష్ : పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో దీపావళి పండుగ సందర్భంగా అక్కడ నిర్మాణం అవుతున్న చెట్లను ఆర్డిఓ మహేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వారు మాట్లాడుతూ టపాసులు నిల్వచేసే, లేదా విక్రయించే వాటికి చక్కటి షెడ్లను వేసుకోవాలని, అగ్నిమాపక, విద్యుత్ అధికారులు, మున్సిపల్ ఆఫీస్ అనుమతులు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ప్రతి దుకాణము వద్ద ఇసుక నీరు మట్టి తప్పనిసరి ఉండాలని తెలిపారు. దుకాణం కొరకు దరఖాస్తు చేసుకున్న వారందరూ కూడా చలానా తో పాటు జీఎస్టీ కూడా తప్పక చెల్లించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో తో పాటు ఎమ్మార్వో సురేష్ బాబు కమిషనర్ సాయి కృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పేకాట రాయుళ్ళు అరెస్టు

విశాలాంధ్ర-అమడగూరు: మండల పరిధిలోని ఏ టికెట్ తాండ సమీపంలో పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించి మౌలాలి, రామాంజనేయులు, శంకర్ వెంకటరమణ లను అదుపులోనికి తీసుకొని వారి వద్ద నుండి రూ.7,400 నగదును, నాలుగు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. గత కొద్ది రోజుల క్రితం అమడగూరు నందు 12 మంది జూదరులను అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.8,500 నగదును, గుండు వారి పల్లి గ్రామం నందు ఆరు మంది జూదరులను అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.9,300 నగదును స్వాధీనం చేసుకుని పట్టుబడిన ముద్దాయిలను కదిరి కోర్టుకు తరలించడం జరిగిందని ఎస్సై ప్రదీప్ రాజ్ తెలిపారు.

మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

విశాలాంధ్ర-ధర్మవరం: మంచినీటి సమస్యకు ధర్మవరమునకు శాశ్వత పరిష్కారం చూపిన మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డికి వారి స్వగృహంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ ఎస్టీ సెల్ నాయకులు ఘనంగా గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్టీ సెల్ సహకార దర్శి దేవరకొండ రమేష్, రూరల్ అధ్యక్షులుగా కొనుటూరు గోపాల్‌కు పదవులు రావడానికి సహకరించిన కేతిరెడ్డికి తాము ఎంతో రుణపడి ఉన్నామని వారు తెలిపారు. మేము పార్టీ కోసం చేసిన సేవలు గుర్తించి మాకు ఈ పదవులు రావడానికి ముఖ్యంగా మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అని వారు కొనియాడారు. అనంతరం పార్టీ జాతీయ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు గరుడపల్లి నారాయణస్వామి, బడనపల్లి నరసింహులు, గజ్జల శివ, గుజ్జల బొమ్మన్న, వెంకటరమణ స్వామి, దేవరకొండ చంద్రరాయుడు, విజయ్ కుమార్, రాఖీ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

వేధింపులకు గురి చేయడం సమంజసమా

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండల కేంద్రంలో శుక్రవారం విలేకరుల సమావేశమై ఇటీవల సాక్షి దినపత్రికకు నోటీసులు ఇచ్చి, ప్రశ్నలతో పాత్రికేయులను వేధింపులకు గురిచేయడం సమంజసమా అంటూ నిరసిస్తూ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అక్రమ కేసులు ఎత్తివేయాలని, పత్రికా స్వేక్షను కాపాడాలని, అక్రమ దాడులను అరికట్టాలని, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు, అనంతరం తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి డిప్యూటీ తహసిల్దార్ జగన్నాథ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి పలువురు నాయకులు,వివిధ మండలాల విలేకరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర విజయవంతం చేయండి

విశాలాంధ్ర-గుడిబండ: మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ పరిధిలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏపీవో జగదీష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లోని సిబ్బంది అలాగే పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో కలసి శుభ్రమైన గాలి అనే నైపద్యం పై దృష్టి పెట్టి పౌరులందరికీ వాయు కాలుష్యం తగ్గించడం ఆరోగ్య సమస్యల నివారణ గురించి అవగాహన ఏర్పాటు ప్రతి నెల మూడో శనివారం నిర్వహించే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అధికారులు గ్రామంలోని ప్రజలు పాల్గొని విజయవంతం కోరారు.

ఎంపీడీవోకు షోకాజ్ నోటీసు జారీ

విశాలాంధ్ర-రొళ్ల: రొళ్ల మండల ఎంపీడీవోకు జిల్లా అధికారులు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. కర్ణాటకలోని ఓ బార్ అండ్ రెస్టారెంట్లో విధుల సమయంలో ఎంపీడీవో నాగేశ్వర శాస్త్రి ఉన్నారని ఎంపీపీ సీఈవో దృష్టికి పలుమార్లు తెలిపిన పట్టించుకుపోగా అతనిపై ఎటువంటి చర్య తీసుకోలేదని జిల్లా కలెక్టర్ శ్యాంసుందర్‌కు గురువారం ఎంపీపీ కవిత ఫిర్యాదు చేశారు.ఆమె ఫిర్యాదుల్లో విధులు నిర్వహిస్తున్నా సమయంలో రెస్టారెంట్‌లో ఉండడం ఎంపీడీవో నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని అతనిపై ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని కలెక్టర్‌ను కోరినట్లు పేర్కొన్నారు. ఈ తతంగంపై జడ్పీ సీఈవో శివశంకర్‌ను వివరణ కోరగా శుక్రవారం ఎంపీడీవోకు షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు సీఈవో తెలిపారు.

ఉగ్రవాద లింకులు ఉన్న మరో ఇద్దరు అరెస్ట్

విశాలాంధ్ర-ధర్మవరం: ఆగస్టు 16వ తేదీ ధర్మవరంలో ఉన్న పాకిస్తాన్ ఉగ్రవాద సానుభూతిపరుడు నూర్ మహమ్మద్‌ను పోలీసులు అరెస్టు చేసి కడప సెంట్రల్ జైలుకు పంపిన విషయం అందరికీ విధితమే. తదుపరి ఎస్పీ ఆదేశాల మేరకు డిఎస్పి ఆధ్వర్యంలో ఈ కేసును విచారణ వేగవంతం చేశారు. అనంతరం ధర్మవరం పోలీసులు ఉత్తరప్రదేశ్ మహారాష్ట్రలో ఇద్దరు ఉగ్రవాద సానుభూతిపరులు ఉన్నట్టు విచారణలో తేలడంతో, వారి ఇరువురిని గురువారం రాత్రి డిఎస్పీ హేమంత్ కుమార్‌కు స్వాధీనం చేశారు. గత రెండు రోజులుగా సానుభూతిపరులను డిఎస్పి విచారణ చేపట్టి మరింత సమాచారాన్ని నివేదిక తయారుచేసి ఎస్పీ కార్యాలయానికి పంపడం జరిగింది. ధర్మవరం పట్టణంలోని కోటకు చెందిన నూర్ మొహమ్మద్ స్థానిక మార్కెట్ వీధిలో ఒక హోటల్లో కూల్ పని చేస్తూ ఉండేవాడు. పాకిస్తాన్‌కు చెందిన నిషేధిత సంస్థల వాట్సప్ గ్రూపుల్లో అతని సభ్యుడుగా ఉన్నట్లు పోలీసులు గుర్తించడం జరిగింది. తదుపరి మహారాష్ట్ర మాలేగావుకు చెందిన తౌసిఫ్ షేక్ అస్లాం, ఉత్తరప్రదేశ్‌కు చెందిన సబ్జాద్ హుస్సేన్లు ప్రభావితం ఉన్నట్టు గుర్తించి వారిని అరెస్టు చేసి ధర్మవరంకి తరలించారు. ఈనెల 10వ తేదీన ధర్మవరం నుంచి రెండు బృందాలు ఆ రాష్ట్రాలకు వెళ్లడం జరిగిందని, అక్కడి స్థానికుల పోలీసుల సహకారంతో ఎస్ఐఎ, కౌంటర్ ఇంటెలిజెన్స్ అధికారుల ఆధ్వర్యంలో వారిని అదుపులోకి తీసుకోవడం జరిగింది. ఈ ముగ్గురిపై చట్ట విరుద్ధ కార్యకలాపాలు, ఉగ్రవాద సంస్థలకు మద్దతు, దేశద్రోహానికి సంబంధించిన వివిధ సెక్షన్ల కింద వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు కావడం జరిగింది. మొత్తం మీద ఈరోజు డీఎస్పీ కార్యాలయం ఆవరణంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా హడావుడి కొనసాగింది. తదుపరి డిఎస్పి మాట్లాడుతూ ఈ కేసు వివరాలను ధర్మవరంలో కాకుండా జిల్లా ఎస్పీ ద్వారా విలేకరులకు తెలిపారు.

విద్యార్థులకు నగదు ప్రధానం

విశాలాంధ్ర-నల్లమాడ: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం 2025 మార్చిలో పదిలో మొదట,ద్వితీయ, తృతీయ స్థానం లో మార్కులు సాధించిన విద్యార్థు లైన కె.మోక్షిత్ 547 మార్కులు సాధించిన విద్యార్థినికి రూ.1000 రొద్దం నారాయణరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ తరుపున ఆర్ ఎన్ ప్రశాంత దేశాయ్ నగదు పంపిణీ చేశారు. ద్వితీయ స్థానంలో టి.జోత్స్న 523 మార్కులు సాధించిన విద్యార్థినికి సోమగుట్ట రంగారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ తరుపున రూ.6వేలు, తృతీయ స్థానంలో బి.దేవతేజ 519మార్కులు సాధించిన విద్యార్థినికి శ్రీ పఠాన్ జబ్బార్ ఖాన్ మెమోరియల్ ట్రస్ట్ తరుపున రూ.5వేలు, సెమీ అర్బన్ అయిన కె.సంతోష్‌కు చదివే వెంకటనారాయణ తరుపున రూ.3వేలు నగదు ప్రోత్సాన్ని వీరి చేతులు మీదుగా ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ రామాంజనేయులు, సలాంఖాన్, చంద్రమోహన్ రెడ్డి, హరిప్రసాద్, ఎంఈఓ వేమనారాయణ, ప్రధానోపాధ్యాయులు సురేష్, శ్రీనివాసరెడ్డి, సిబ్బంది, విద్యార్థిని తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

దీపావళి పండుగను ప్రశాంతంగా జరుపుకోండి

విశాలాంధ్ర- అమడగూరు: ఎస్సై ప్రదీప్ రాజ్ శుక్రవారం పోలీస్ స్టేషన్ ఆవర ణంలో మండల విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలు దీపావళి పండుగను సురక్షితంగా వెలుగుల పండుగగా ఆనందంగా ప్రశాంతంగా జరుపుకోవడం మనందరి బాధ్యతని, పిల్లలు పెద్దల పర్యవేక్షణలో బాణాసంచా కాల్చాలన్నారు. అధిక శబ్దం చేసే పటాకులు వాడడం నిషేధమని, అనుమతి లేని టపాకాయల షాపులు ఏర్పాటు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆసుపత్రిని మరింత అభివృద్ధి పరుస్తాం

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రభుత్వ ఆసుపత్రికి మంజూరైన నిధులతో ఆసుపత్రిని మరింత అభివృద్ధి పరుస్తాము అని సూపరిడెంట్ తిప్పేంద్ర నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా వారు ఆసుపత్రిలో అభివృద్ధి కమిటీ సభ్యులతో సమావేశాన్ని నిర్వహించారు. తొలుత కమిటీ సభ్యులతో ఆసుపత్రిలోని పలు వార్డులను, రోగులతో మాటలు తదితర వాటిని వారు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ రోగుల సౌకర్యార్థం అవసరమైన పరికరాల కొనుగోలుకు రూ.63లక్షల నిధులతో పనులు చేపడతామని తెలిపారు. ఎందుకు కమిటీ కూడా తీర్మానం చేసి ఆమోదించడం జరిగిందని తెలిపారు. రోగులకు మెరుగైన సేవలు అందించేందుకు అందరి కృషి ఎంతో అవసరమని తెలిపారు. తదుపరి ప్రభుత్వ ఆసుపత్రి సమస్యలపై కూడా చర్చించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎండిహెచ్ ఓ చెన్నారెడ్డి, డాక్టర్ నరసింహులు, డాక్టర్ సోనియా, మున్సిపల్ కమిషనర్ సాయి కృష్ణ, ఏవో. ఉదయభాస్కర్, సీనియర్ అసిస్టెంట్ నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి రూ.50వేలు నష్టపరిహారం

విశాలాంధ్ర-అమరాపురం: అమరాపురం మండలం కాచికుంట గ్రామనీకు చెందిన టీడీపీ కార్యకర్త హనుమంతరాయప్ప ప్రమాదవశాత్తు ఉదుగురు దగ్గర రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. వాళ్ళ కుటుంబానికి ప్రమాదం చేసిన వ్యక్తి నష్టపరిహారంగా రూ.50వేలు అమరాపురం మండల సింగల్ విండో ప్రెసిడెంట్ ,మాజీ టిడిపి అధ్యక్షులు గణేష్ ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విరుపసముద్రం మంజన్న, వలస చంద్రశేఖర్ గౌడ్, హనుమంతరాయ కాశి కుంట గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు చిక్కన్న, మంజన్న, ఆనంద్, మంజన్నవారి వాళ్ల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు శిక్షణ : సురేష్ బాబు

విశాలాంధ్ర-ధర్మవరం: ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల సహకారంతో నిరుద్యోగ యువతకు శిక్షణ, ఉద్యోగ కల్పనలో భాగంగా స్కిల్ హబ్ నందు యునానిటీ ఫౌండేషన్ నుంచి యుఎస్ఎస్టి ప్రోగ్రాములు నిర్వహించడం జరిగిందని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ సురేష్ బాబు తెలిపారు. వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో నైపుణ్యమును మెరుగుపరచడమే ఉన్నత లక్ష్యము అని నెలరోజులు పాటు ఈ ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పిఓసి బాల జోషి, ఏపీ స్టేట్ సిల్క్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సిబ్బంది, ఉన్నతి ఫౌండేషన్ సిబ్బంది, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

వినాయకుని విగ్రహం చోరీ

విశాలాంధ్ర - అగళి : మండల కేంద్రంలోని పురాతన దేవాలయమైన శ్రీ శంకర రేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలోని వినాయకుని విగ్రహాన్ని ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు గురువారం రాత్రి దొంగలించినట్లు అర్చకులు గుర్తించారు. శుక్రవారం ఉదయం పూజలు చేయడానికి అర్చకులు దేవాలయ వద్దకు వెళ్లి చూడగా దేవాలయంలో వినాయకుని విగ్రహం కనబడకపోవడంతో ఆందోళనకు గురి అయ్యారు. వెంటనే స్థానికులకు సమాచారం తెలపడంతో ఒక్కసారిగా గ్రామ ప్రజలు దేవాలయం వద్దకు వచ్చి పరిశీలించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇప్పటికైనా పోలీస్ అధికారులు రాత్రి సమయాల్లో గట్టి నిఘా ఏర్పాటు చేసి దొంగతనాలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రైవేటీకరణ చేయడం ప్రభుత్వానికి తగదు

విశాలాంధ్ర-కొత్తచెరువు: రాష్ట్రంలో మెడికల్ కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడం తగదని. మాజీ ఎమ్మెల్యే డి.శ్రీధర్ రెడ్డి, పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని శుక్రవారం మండల పరిధిలోని నారేపల్లి, మైల్ సముద్రం ,కేసాపురం, తిరుమల దేవరపల్లి, కోడపగాని పల్లి, గ్రామాలలో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించి వైసిపి నాయకులు కార్యకర్తలు ప్రజలతో సంతకాల సేకరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలోమండల కన్వీనర్ శ్యాంసుందర్ రెడ్డి, వైసిపి నాయకులు నరసింహారెడ్డి, వాల్మీకి శంకర్, నాగభూషణ్, రఘునాథరెడ్డి, నరసింహారెడ్డి, ముద్దుల భాస్కర, తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌జిఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలు

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మండల స్థాయి ఎస్జీఎఫ్ క్రీడా పోటీలను నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా ఎంఈఓ గోపాల్ నాయక్, జడ్పీ గర్ల్స్ హై స్కూల్ హెడ్మాస్టర్ సుమన, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెస్సు, వాలీబాల్, బ్యాట్మింట, కోకో, కబడ్డీ, యోగాలలో అండర్ 14, 17 బాలికల, బాలుర విభాగాలలో ఎంపిక టోర్నమెంటును నిర్వహించి అన్ని విభాగాలలో మండల చెట్లు ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. మండల ఎస్జీఎఫ్ కోఆర్డినేటర్స్ స్వరూప, సరళ, ఫిజికల్ డైరెక్టర్లు ఓబులేసు, రఘునాథరావు, రమేష్ బాబు, నాగేంద్ర, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న రిటైర్డ్ ఎస్సై రామ్మూర్తి

విశాలాంధ్ర- లేపాక్షి : జంతువులు ప్రమాదవశాత్తు చనిపోయాయని తెలిసిన ముక్కు మూసుకుని మాకెందుకులే అని వెళ్లిపోయాం మనుషుల మధ్య మానవత్వం ఉన్న ఓ రిటైర్డ్ ఎస్సై రామ్మూర్తి ప్రమాదంలో చనిపోయిన గ్రామ సింహానికి అంతక్రియలు నిర్వహించిన సంఘటన లేపాక్షిలో చోటు చేసుకుంది. కోడికొండ చెక్పోస్ట్ సిరా జాతీయ రహదారిలో నిరంతరం వాహనాలతో రద్దీ ఉన్న సమయంలో ప్రమాదవశాత్తు శుక్రవారం మధ్యాహ్నం లేపాక్షి పరిధిలోని పిల్లిగుండ్ల కాలనీ సమీపంలో లారీ కింద పడి గ్రామ సింహం మరణించడంతో దాన్ని చూసి చెల్లించిన రిటైర్డ్ ఎస్సై రామ్మూర్తి వెంటనే దానిని పక్కకు తీసి పక్కనే ఉన్న స్థలంలో కానీ స్వయంగా అంతక్రియలు నిర్వహించారు. గ్రామస్తులు వాహనదారులు ఆయన అభినందించారు.

అనధికార లేఅవుట్లు క్రమబద్ధరించుకోండి

విశాలాంధ్ర-పెనుకొండ: నగర పంచాయతీ పరిధిలో సర్వే నంబర్ 698లో 3.01 విస్తీర్ణంలో అనధికారిక లేఅవుట్లు వేయడం క్రయవిక్రయాలు జరపడం నేరమని తెలిసి కూడా కొంతమంది అనధికారికంగా ప్లాట్లను విక్రయిస్తుండగా శుక్రవారం నగర పంచాయతీ అధికారులు అక్రమ లేఔట్లను క్రమపద్ధరించుకోండి అని తెలుపుతూ జీవోలను విడుదల చేసిన ప్రకటన ద్వారా తెలిపారు. అనధికారిక వేసిన లేఔట్లలో సరిహద్దులను చెరిపివేసి ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి క్రమబద్ధరించుకోవాలని నగర పంచాయతీ కమిషనర్ ప్రకటనల్లో తెలిపారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, శనివారం 18, అక్టోబరు 2025

ఘనంగా శ్రీకృష్ణదేవరాయల వర్ధంతి

విశాలాంధ్ర-ముదిగుబ్బ: ముదిగుబ్బ మండల కేంద్రంలో విజయనగర సామ్రాజ్య మహారాజు శ్రీకృష్ణదేవరాయల వర్ధంతి సందర్భంగా బలిజ సమాజిక వర్గం ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పాల్గొన్న పెద్దలు, యువకులు మహారాజు చిత్రపటానికి పూలమాలలు వేసి, దీపారాధన నిర్వహించి నివాళులర్పించారు. శ్రీకృష్ణదేవరాయలు చరిత్రలో చిరస్మరణీయ పాలన సాగించి తెలుగు సాహిత్యానికి, ప్రజల సంక్షేమానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో దేగల వెంకట, జనసేన పార్టీ మండల కన్వీనర్ గుర్రం జయచంద్ర, పెనుగోలు ప్రసాద్, బొగ్గు రాజశేఖర్, రాయల రెడ్డెప్ప, సంద్ర రాజా, గంగాధర, కిషోర్, గుర్రం చంద్ర, చిట్టి నారాయణ స్వామి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు కౌన్సిల్ తీర్మానం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నగర పంచాయతీ సర్వసభ్య సమావేశం శుక్రవారం నగర పంచాయతీ కార్యాలయం నందు నగర పంచాయతీ చైర్మన్ ఉమర్ ఫరూక్ ,ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్,హాజరయ్యారు. ఈ సమావేశా నందు నగర పంచాయతీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులకు కౌన్సిల్ తీర్మానం ద్వారా ఆమోదింప చేశారు, కౌన్సిల్ సభ్యులు నగర పంచాయతీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు చదివి వినిపించారు సిసి రోడ్ల నిర్మాణం, డ్రైన్లు నిర్మాణం, సెంట్రల్ లైటింగ్ ఏర్పా టు, వాటర్ మేనేజ్మెంట్ కొరకు నిధులు కేటాయింపు, వేస్ట్ మేనేజ్మెంట్ కొరకు నిధులు కేటాయింపు, వివిధ కాలనీలలో మంచినీటి సమస్యను తీర్చడానికి పైప్ లైన్ లో ఏర్పాటు చేయడం, చెట్లు నాటడం, శుభ్రత పరిశుభ్రతకు ప్రణాళికలు సర్వ సభ్య సమావేశంలో సభ్యులతో కలసి చర్చించారు. నగర పంచాయతీ పరిధిలో ప్రభుత్వ స్థలాల్లో ఆక్రమణ గురించి చర్చించారు అనంతరం కొంతమంది వ్యక్తులు మంచినీటి బోర్లను కూడా పూడ్చివేసి భవనాలు నిర్మిస్తున్నారని వాటిని అరికట్టాల్సిన అవసరం ఉన్నదని సభ్యులు వాదన చేశారు. వైస్ చైర్మన్ సునీల్ కుమార్, ఇతర సభ్యులు నగర పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణదేవరాయల 497 వర్ధంతి

విశాలాంధ్ర-పెనుకొండ: విజయనగర సామ్రాజ్య తులువ వంశ అగ్రజుడు పరిపాలకుడు పెనుకొండను అన్ని విధాల అభివృద్ధి పరిచి ఎన్నో త్రాగునీటి వనరులు కోట ఆలయాలను నిర్మించిన శ్రీకృష్ణదేవరాయల 497వర్ధంతి సంద ర్భంగా శుక్రవారం పట్టణంలోని శ్రీకృష్ణదేవరాయల సర్కిల్లో ఉన్న కృష్ణదేవరాయల విగ్రహానికి పూలమాల సమర్పించి కృష్ణదేవరాయల నినాదాలతో ఘనంగా నివాళు లు అర్పించడం జరిగింది, ఈ కార్యక్రమంలో కృష్ణదేవరాయల పరిపాలనను స్మరించుకుంటూ అటువంటి కాలాలు మరి తిరిగి రావాలని కోరుకోవడం జరిగింది. బలిజ సంఘం అధ్యక్షులు గుట్టూరు సూర్యనారాయణ, లక్ష్మీనారాయణ, నాగరాజు ,సాయి కుమార్ ,గోపి ,రాము ,మురళి ,శ్రీనివాసులు ,హరి, సందీప్, ప్రగతి శ్రీనివాసులు ,ఆదినారాయణ , బలిజ కులస్తులు ఇతరులు పాల్గొన్నారు.

ఘనంగా పల్లవి మండల సమాఖ్య వార్షికోత్సవ మహాసభ

విశాలాంధ్ర-ఓబుళదేవరచెరువు : పల్లవి మండల సమాఖ్య కార్యాలయంలో శు క్రవారం సమాఖ్య 23వ వార్షికోత్సవ మహాసభ ఘణంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపిఎం రవీంద్ర మాట్లాడుతూ... మహిళా సంఘాల ఆర్థిక క్రమ శిక్షణలు గ్రామీణ మహిళల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు నిస్తాయన్నారు. మహిళలు సంఘంలో తీసుకొన్న రుణాలను సకాలంలో చెల్లించాలన్నారు. మండల సమాఖ్య వార్షిక నివేదిక, కార్యవర్గ సమావేశాలు, ఆదాయ వ్యయాలు, అమలు, జరుగు తున్న సేవలు, సమాఖ్య చేపట్టిన శిక్షణలు, సమాఖ్య సాధించిన విజయాలు, సభ్య త్వం రెన్యువల్ లాభ నష్టాల గురించి సిబ్బంది వివరించారు. ఈ సందర్భంగా పల్లవి మండల సమైక్య నూతన కమిటీ ఎంపిక చేశారు. అధ్యక్షురాలుగా వెంకటలక్ష్మీ, కార్యదర్శి శారదమ్మ, ఉపకార్య దర్శి రత్నమ్మ, కోశాధికారి గంగ రత్నమ్మ, ఉపాధ్య క్షులు భాగ్యమ్మ ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు.

కేకాతి గ్రామంలో విగ్రహ ప్రతిష్టాపన

విశాలాంధ్ర-గుడిబండ: మండలంలోని కేకాతి గ్రామ దళిత కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీ మారమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం శుక్రవారం ఘనంగాజరిగాయి. బ్రహ్మ ముహూర్తంలో కలశప్రతిష్టాపన, అమ్మవారికి నిత్యవిధి,ప్రాణప్రతిష్టాపనం, హెూమయాగాలు,కామదేను దర్పణ దర్శనం, కక్షాగ్ని జ్వాల,కుష్మాండ చేతన,ప్రతిష్టంగా హెూమాలు,అష్టబలి,పూర్ణాహుతి,మహా మంగళ హారతి తదితర పూజలు గ్రామంలోని భక్తులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీలకు అతీతంగా భక్తులు భక్తి భావంతో, ఐకమత్యంతో సమిష్టిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి స్థానిక తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మాజీ సర్పంచ్ శ్రీనాథ్, వైసిపి వైసీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప,స్థానిక శ్రీ మారమ్మ దేవాలయ కమిటీ సభ్యులు కె.పి.శివరాజు,శివకుమార్,చంద్రశేఖర్, లోకేష్ శివన్న,లింగప్ప, నింజలింగప్ప, నాగభూషణ,సన్న లింగప్ప మడకశిర దళిత సముదాయానికి చెందిన నాయకులు ,యం.స్.రఘు,ఉగ్రప్ప, తదితరులు పాల్గొన్నారు. కేకతి గ్రామ పరిసర ప్రాంతాల్లో ఉన్న గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శ

విశాలాంధ్ర-కొత్తచెరువు: మండల పరిధిలోని కేసాపురం గ్రామానికి చెందిన సత్యనారాయణ, ఇటీవలే విద్యుత్ ప్రమాదంతో మృతి చెందారు ఈ విషయం తెలియడంతో. శుక్లవారం మాజీ ఎమ్మెల్యే డి.శ్రీధర్ రెడ్డి, వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని సూచించారు. అలాగే అదే గ్రామానికి చెందిన శ్రీరాములు, అనారోగ్యంతో బాధపడుతూ ఉండగా ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు ధైర్యంగా ఉండాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్యాంసుందర్ రెడ్డి, వైసీపీ నాయకులు వాల్మీకి శంకర్, విశ్వనాథ్, నరేందర్ రెడ్డి, నరసింహారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, సంజీవరెడ్డి, పుట్టపర్తి ఎంపీపీ రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై అవగాహన

విశాలాంధ్ర- పెనుకొండ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సూపర్ సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని,మండలం పరిధిలోని కురుబండ్లపల్లి గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. నగర పంచాయతీ పరిధిలోని 18 వ వార్డు నందు పాల్గొని కాలనీ నందు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో స్వాతి, మండల వ్యవసాయ అధికారి చందన, మండల స్థాయి అధికారులు మండల కన్వీనర్ దండు ఈశ్వర్ ప్రసాద్, పట్టణ కన్వీనర్ శ్రీరామ్ యాదవ్, మాజీ ఎంపీపీ కేశవయ్య, మాజీ జడ్పీటీసీ లు నారాయణ స్వామీ, వెంకట రాముడు సింగిల్ విండో ప్రెసిడెంట్ పోతి రెడ్డి, మాజీ సర్పంచ్‌లు సూర్య నారాయణ, సోమశేఖర్, షౌకత్వలి, రమణమ్మ,సిద్దయ్య క్లస్టర్ ఇంచార్జ్ ఆదిశేషు, రామకృష్ణ, సర్పంచ్ నాగమూర్తి, చిన్న పోతన్న, రామాంజనప్ప ప్రసాద్ గోపాల్ వీర చిన్న పంచాయతీ ఎన్డీఏ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకృష్ణదేవరాయల వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర-బుక్కపట్నం: 496 వర్ధంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలో వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించి పండ్లు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయల పాలన స్వర్ణవిగమని, ఆయన పాలనాలలో చెరువులు తవ్వించి, దేవాలయాలు కట్టించి ప్రజలకు సుపరి పరిపాలన అందించారని, ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో బలిజ సంఘం నాయకులు చెన్న కృష్ణ, సంజీవ రాయుడు, శ్రీరాములు, శ్రీనివాసులు, లక్ష్మీనరసప్ప, సతీష్ రాయల్, చంద్ర, ఈశ్వరప్ప, అనిల్ కుమార్, సురేష్, టైలర్ శివ, రాయల్ రమణ, వెంకట రాముడు, రాయల్ యూత్, ప్రజలు పాల్గొన్నారు.

కార్పొరేట్ మంగళ షాపులను తొలగించాలి

విశాలాంధ్ర-గుంతకల్లు: పట్టణ క్షవర వృత్తిదారుల సంఘం పట్టణ కమిటీ విస్తృతస్థాయి సమావేశం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి పట్టణ ఉపాధ్యక్షుడు అజయ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వృత్తిదారుల జిల్లా కన్వీనర్ బిశ్రీనివాసులు పట్టణ అధ్యక్షుడు బెలగంటి లక్ష్మీ నారాయణ కార్యదర్శి సూరి మాట్లాడుతూ సాంప్రదాయ మంగళ వృత్తిని బ్రతికించాలని భవిష్యత్తులో కార్పొరేట్ మంగళ షాపులు ఇతర మతాల వారు ఇతర కులాల వారు మన మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించరాదని పట్టణలోని అన్ని వృత్తుల వారిని. దళిత ప్రజా సంఘాల వారిని అన్ని రాజకీయ పార్టీ నాయకులను సహకారంతో కార్పొరేట్ మంగళ షాప్‌లు తొలగించాలని గత 45 రోజుల నుండి అనేక రూపాలలో కౌరవృత్తి సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేస్తున్న మా సమస్య పరిష్కారం కావడం లేదు ప్రజా ప్రతినిధులు స్పందించడం లేదు ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు మా కష్టాలను బాధలను అర్థం చేసుకుని కార్పొరేట్ షాపులను తొలగిస్తారని నమ్మకంతో ఈ రిలే నిరాహార ఈనెల 21న మంగళవారం నాడు ఉదయం 10గంటలకు మున్సిపల్ కార్యాలయం దగ్గర దీక్షలు చేస్తున్నా మునీ అన్నారు.ఈ దీక్షలకు అన్ని దళిత ప్రజా సంఘాలు రాజకీయ పార్టీలు వృత్తి సంఘాలు. మద్దతు ఇచ్చి ప్రత్యక్షంగా ఉద్యమంలో పాల్గొని మా సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు మాకు అండగా ఉండాలని కోరారు. సాయి, శివ మురళి, శంకర్, నవీన్, అంజి, రమేష్, సురేంద్ర, చంద్ర, సురేష్, సోమశేఖర్‌లు పాల్గొన్నారు.

స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రాంపై విద్యార్థులకు శిక్షణ

విశాలాంధ్ర-ఉరవకొండ: స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రాంలో భాగంగా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల 7,8,9,11 వ తరగతి విద్యార్థులకు శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భూసార పరీక్షా అధికారి పి.శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ సాయిల్ శాంపుల్ కలెక్షన్, సాయిల్ శాంపుల్ టెస్టింగ్, జనరేషన్ ఆఫ్ సాయిల్ హెల్త్ కార్డ్స్ తదితర అంశాలపై విద్యార్థులకు ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. భూసార పరీక్ష కేంద్రం నుండి వచ్చిన బి.ఆర్ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ సాయిల్ హెల్త్ కార్డు పోర్టల్, మొబైల్ అప్లికేషన్, నేల ఆరోగ్యం,వ్యవసాయంలో దాని ప్రాముఖ్యత సేఫ్ హ్యాండ్లింగ్ ఆఫ్ కెమికల్స్ గురించి విద్యార్థులకు వివరించారు. భూసార పరీక్ష కేంద్రం ఏవో నివేదిత మాట్లాడుతూ భూసార పరీక్ష ఫలితాల గురించి, విశ్లేషణ పద్ధతుల గురించి మేజరు సూక్ష్మ పోషకాల ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ సహాయ వ్యవసాయ సంచాలకులు సత్యనారాయణ, మండల వ్యవసాయ అధికారి రామ కృష్ణుడు, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త మల్లికార్జున, స్కూల్ ప్రిన్సిపాల్, సైన్స్ టీచర్స్ పాల్గొన్నారు.

ఘనంగా ముందస్తు దీపావళి వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని రిషి పాఠశాలలో ముందస్తు దీపావళి వేడుకలు భాస్కర్ రెడ్డి, ప్రిన్సిపాల్ కరణ్ స్వరూప సింగ్, ఏపీవో రవీంద్ర ఆధ్వర్యంలో ఘనంగా విద్యార్థుల నడుమ కోలాహలంగా నిర్వహించుకున్నారు. అనంతరం విద్యార్థులందరూ కూడా పుష్ప అలంకార శోభిత దీపాలను తయారుచేసి ప్రదర్శించారు. తదుపరి పువ్వులతో రంగోలిలు కూడా వేయడం జరిగింది. అనంతరం డీన్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ సనాత సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిది అని వారు తెలిపారు. మన భవిష్యత్తుకు చరిత్ర సంస్కృతులు బలమైన పునాదులని తెలిపారు. జీవితం చీకటి వెలుగుల సమ్మేళనమని తెలిపారు. మంచి, చెడులలో మంచిని స్వీకరించాలని, చెడును వదిలేయాలని తెలిపారు. దీపావళి పండుగ సమయంలో పర్యావరణం కాలుష్యం కలిగించకుండా తగు జాగ్రత్తలు బాణసంచా కాల్చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏట రంగారెడ్డి వైస్ ప్రిన్సిపాల్ కళ్యాణి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

క్రీడలు శరీర దృఢత్వానికి ఎంతగానో ఉపయోగపడతాయి

విశాలాంధ్ర-ధర్మవరం: చదువుతోపాటు క్రీడలు శరీర దృఢత్వానికి ఎంతగానో ఉపయోగపడతాయి అని మండల విద్యాశాఖ అధికారి గోపాల్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో స్పోర్ట్స్ అండ్ గేమ్స్‌ను వారు నిర్వహించారు. అనంతరం గోపాల్ నాయక్ మాట్లాడుతూ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అనేది నిత్యజీవితంలో చాలా అవసరమని, శారీరక ఆరోగ్యానికి ఎంతో మంచిదని తెలిపారు. విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుంచే గేమ్స్ అండ్ స్పోర్ట్స్‌లో పాల్గొనాలని, దానిని స్ఫూర్తిగా తీసుకొని ముందడుగు వేయాలని తెలిపారు. మండల స్థాయిలో గెలుపొందిన వారందరికీ కూడా డివిజన్ స్థాయిలో గెలుపొందు వారిని అందరిని రాష్ట్రస్థాయికి పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ పోటీల్లో ప్రభుత్వ ప్రవేట్ పాఠశాల విద్యార్థులను రెండు భాగాలుగా పాల్గొనడం జరిగిందని తెలిపారు. మండల స్థాయిలో ఏడు విభాగాలలో అండర్ 14 అండర్ 17 బాలురు బాలికలు, పాల్గొనడం జరిగిందన్నారు. ముఖ్యంగా వాలీ బాల్, కోకో, కబడి ,చెస్ ,యోగ, షటిల్, బ్యాట్మింటన్ మొదల విభాగాలలో పోటీలు జరిగినవని తెలిపారు.ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ రామకృష్ణ, సుమన, మండల కోఆర్డినేటర్లు స్వప్న, సరళ, ఫిజికల్ డైరెక్టర్లు నాగేంద్రప్రసాద్, రఘునాథ్, రమేష్‌లు పాల్గొన్నారు.

విద్యార్థి మృతికి సంతాపం : పట్టణములోని రాజేంద్రనగర్ లో ఐదవ తరగతి చదువుతున్న ఇర్షాద్ ఈనెల 16వ తేదీ గురువారం కుటుంబంతో కలిసి పెనుగొండకు పోయి వచ్చేటప్పుడు ఆటోలో ప్రయాణిస్తూ ఉండగా, అనుకోని ప్రమాదం వల్ల ఎస్.ఇర్షాద్ మృతి చెందాడు. ఎంఈఓలు గోపాల్ నాయక్, రాజేశ్వరి దేవి వారి కుటుంబానికి వెళ్లి బాలుని మృతి పట్ల సంతాపం తెలిపారు. విద్యార్థికి ప్రభుత్వం తరఫున రావలసిన సౌకర్యాలను తప్పక కల్పిస్తామని తెలిపారు.

రోగులకు సేవ చేయడంలోనే నిజమైన సంతృప్తి

విశాలాంధ్ర-ధర్మవరం: రోగులకు సేవ చేయడంలోనే నిజమైన సంతృప్తి ఉంది అని శ్రీ సత్య సాయి సేవ సమితి గాంధీ నగర్ కన్వీనర్ నామా ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 360మంది రోగులకు, సహాయకులకు భోజనపు ప్యాకెట్లను, వాటర్ ప్యాకెట్స్ లను వైద్యులు, సిస్టర్ల చేతుల మీదుగా పంపిణీ చేశారు. అదేవిధంగా గర్భిణీ స్త్రీలకు ప్రత్యేకంగా స్వీట్ లను పంపిణీ చేశామని తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి ఈ సేవా కార్యక్రమానికి శ్రీ సత్య సాయి సేవ సమితి వారు నిర్వహించడం జరిగిందన్నారు. ఇటువంటి కార్యక్రమానికి దాతలు కూడా ముందుకు రావాలని తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ తిప్పేంద్ర నాయక్ మాట్లాడుతూ సత్యసాయి సేవా సమితి చేస్తున్న సేవలు ఎంతో మందికి స్ఫూర్తి దాతలు అవుతారని తెలిపారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు రోగులకు వరం లాగా మారాయని తెలిపారు. దాతలుగా రాబోవు వారు సెల్ నెంబర్ 9966047044 కు గాని 903044065కు గాని సంప్రదించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో 27 మంది సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

రుక్మిణి పాండురంగడుకి ఏకాదశి పూజలు

విశాలాంధ్ర-బొమ్మనహాల్: బొమ్మనహాల్ మండలంలోని ఉంతకల్లు గ్రామంలో వెలసిన శ్రీ రుక్మిణీ పాండురంగస్వామి దేవాలయంలో శుక్రవారం ఏకాదశి పూజలు విశేషంగా జరిగాయి. ఈ సందర్భంగా శ్రీ రుక్మిణి పాండురంగస్వామికి వేకువ జామున సుప్రభాత సేవ, పంచామృత అభిషేకం, నిర్మల్య విసర్జన, అష్టోత్తర జరిపించిన అనంతరం విశేష పుష్పాలకరణ చేసి నైవేద్యం సమర్పించినా అనంతరం మహామంగళ హారతి ఇచ్చారు. సాయంత్రం ఆలయ సన్నిధిలో శ్రీవారి పల్లకి సేవ నిర్వహించారు. తొలి ఏకాదశి సందర్భంగా ఆంధ్ర, కర్ణాటక ప్రాంతాల నుంచి వేలాది భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కొంతమంది భక్తులు తులసీ మాలా ధారణ వేసుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కేంద్రమైన బొమ్మనహాళ్‌లో శ్రీపాండురంగస్వామి, శ్రీ వెంకటేశ్వరస్వామి, శ్రీ సత్యనారాయణ ఆలయాల్లో ఏకాదశిపూజలు ఘనంగా నిర్వహించారు.

సుప్రీంకోర్టు సీజేఐ గవాయ్‌పై దాడి అనాగరికం

విశాలాంధ్ర-పామిడి: భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తి (సీజేఐ) జస్టిస్ బీఆర్ గవాయిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ, నిందితు లను కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షు డు లాలెప్ప మాదిగ డిమాండ్ చేశారు. ఈ దాడిని నిరసిస్తూ శుక్రవారం ఆయన పామిడి తాహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో షర్మిలకు వినతి పత్రం సమర్పించారు. మీడియా ద్వారా మాట్లాడుతూ అక్టోబర్ 6, 2025 రోజున భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయి బెంచ్ మీద లాయర్ల వాదనలు వింటున్న సమయంలో రాకేష్ కిషోర్ అనే వ్యక్తి మాస్ విసిరి దాడికి పాల్పడ్డాడని తెలిపారు. చీఫ్ జస్టిస్ గారిపై జరిగిన ఈ దాడి అనాగరికమని, ఇది కేవలం వ్యక్తిపై దాడి కాదని, ప్రజాస్వామిక స్ఫూర్తి, రాజ్యాంగం మీద జరిగిన దాడిగా ఆయన తీవ్రంగా ఖండించారు.

బిఆర్ గవాయ్‌పై దాడిచేసిన వారిని అరెస్ట్ చేయాలి

విశాలాంధ్ర-శెట్టూరు: భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టులో జస్టిస్ బిఆర్ గవాయ్‌పై బూటుతో దాడికి ప్రయత్నిం చడం నీచమైన చర్య అని ఎమ్మా ర్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు మారెప్ప ప్రధాన కార్యదర్శి అను పల్లి రామన్న డిమాండ్ చేస్తూ శుక్రవారం మండల తాసిల్దార్ శ్రీమతి ఈశ్వరమ్మ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేసి వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగంపై, అత్యున్నత న్యాయస్థానంపై దాడి చేసినట్లే, ప్రజాస్వా మ్యంపై దాడి భారత దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా కుల మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించడం మనువాదుల కుట్రలో ఒక భాగమేఅని, ఇలాంటి దుర్మార్గపు చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు మనభారత రాజ్యాంగాన్ని, న్యాయవ్యవస్థ గౌరవాన్ని కాపాడుకోవడం ప్రతి భారతపౌరుని హక్కు అని తెలియజేస్తూ ఇలాంటి సంఘటనలు భారతదేశంలో ఎక్కడా పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి దేశద్రోహి చర్యలను భారత పౌరులందరూ తీవ్రంగా ఖండించాలని కోరారు కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండలం అధ్యక్షుడు వెంకటేశు రామన్న, మండలపల్లి రాయుడు, జనార్దన్ శ్యామ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చీఫ్ జస్టిస్‌పై దాడిని ఖండిస్తూ నిరసన

విశాలాంధ్ర-యాడికి: సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ రామకృష్ణ గవాయిపై జరిగిన దాడిని తీవ్రం గా ఖండిస్తూ యాడికి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. తొలుత చెన్నకేశవ స్వామి ఆలయం నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా బయలుదేరి అనంతరం తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమం మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ఇంచార్జ్ ముమ్మిడివరపు చిన్న సుబ్బారావు, జిల్లా అధ్యక్షులు బి.హరిగోపాల్ మాదిగ నాయకత్వంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎ స్ మండల అధ్యక్షులు బాలు పాతకుంట్ల మాదిగ, గౌరవ అధ్యక్షులు వెంగళ శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి జానకి రాముడు, ఉపాధ్యక్షులు చిరంజీవి, నల్లప్ప, కోశాధికారి విజయ్,కార్యదర్శి సాగర్,ఎమ్మెస్పీ నరసింహులు,సూర్యుడు గాంధీ, కులాయప్ప,రామాంజనేయులు, వెంకటేష్,డప్పు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్‌పై దాడిని ఖండిస్తూ నిరసన

విశాలాంధ్ర - విడపనకల్లు : మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి ఎస్.శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు పాల్తూరు అశోక్ మరియు యం.ఎస్.పి నాయకులు ఎర్రిస్వామి అధ్వర్యంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్‌పై ఇటీవల కోర్టు లోపల జరిగిన దాడి యత్నం ప్రజాస్వామ్యంపై దాడిగా భావిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఈ నిరసన జరిగింది. చేతులలో ప్లకార్డులు పట్టుకుని, న్యాయవ్యవస్థ గౌరవాన్ని కాపాడుకుందాం సీజేఐపై దాడి రాజ్యాంగంపై దాడి వంటి నినాదాలు చేశారు. తహసిల్దార్ వారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ, ప్రజలు పాల్గొన్నారు.

జడ్జిపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

విశాలాంధ్ర-తాడిపత్రి: సుప్రీంకోర్టు జడ్జిపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ టి.ఆదినారాయణ మాదిగ కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ శుక్రవారం పెద్దవప్పూరు మండల తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టి.ఆదినారాయణ మాదిగ మాట్లాడుతూ సుప్రీంకోర్టు న్యాయమూర్తి రామకృష్ణ గవాయిపై జరిగిన దాడిని ఖండిస్తూ, దాడి చేసిన వ్యక్తిని వెంటనే అరెస్ట్ చేయాలని, జరిగిన దాడి యావత్ రాజ్యాంగంపై ప్రజాస్వామ్యంపై దళితులపై జరిగిన దాడిగా భావిస్తూ భారతదేశంలో దళిత వర్గాలు ప్రజలు ఏ స్థాయిలో ఉన్న ఇలాంటి ఆకృతాలు జరగడం చాలా బాధాకరమైన విషయం అని దాడికి పాల్పడినటువంటి వారిని వెంటనే శిక్షించాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కొత్తపల్లి పెద్దయ్య మాదిగ, ఎక్కులూరి శేఖర్ మాదిగ పాల్గొన్నారు.

అనంతపురంలో బిగ్‌బాస్కెట్

10 నిమిషాల డెలివరీ సేవ

విశాలాంధ్ర-అనంతపురం: టాటా ఎంటర్‌ప్రైజ్ అయిన బిగ్‌బాస్కెట్, అనంతపురంలో తన త్వరిత డెలివరీ సేవను ప్రారంభించింది. ఇది నగర షాపింగ్ అనుభవంలో గణనీయమైన పురోగతిని సూచిస్తుంది. బిగ్‌బాస్కెట్ అనంతపురం నివాసితులకు తాజా ఉత్పత్తులు, ఎలక్ట్రానిక్స్, వ్యక్తిగత సంరక్షణ నిత్యావసరాలు సహా 10,000 కంటే ఎక్కువ ఉత్పత్తుల విభిన్న ఎంపికను అందిస్తుంది. అన్నీ ఆకట్టుకునే 10 నిమిషాల్లో డెలివరీ అవుతాయి. ఈ సేవ సౌలభ్యాన్ని పునర్నిర్వచించటానికి రూపొందింది. వినియోగదారులు అపూర్వమైన వేగంతో వారి ఇళ్ల నుండి కిరాణా సామాగ్రిని కొనుగోలు చేయడానికి వీలు కల్పిస్తుంది. అనంతపూర్ వేగవంతమైన పట్టణ కేంద్రంగా అభివృద్ధి చెందుతున్నందున, దాని నివాసితులు మరింత తెలివైన, సమర్థవంతమైన షాపింగ్ పరిష్కారాలను కోరుకుంటున్నారు. వేగం, సౌలభ్యం, విశ్వసనీయత కోసం బిగ్‌బాస్కెట్ 10 నిమిషాల డెలివరీ సేవకు ఆదర్శవంతమైన లాంచ్‌ప్యాడ్‌గా చేస్తుంది. బిగ్‌బాస్కెట్ నేషనల్ బిజినెస్ హెడ్-టైర్ 2 శశి శేఖర్ మాట్లాడుతూ, అనంతపూర్‌కు బిగ్‌బాస్కెట్‌ను పరిచయం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.

శుభప్రదం షాపింగ్ మాల్ ప్రారంభోత్సవంలో సందడి చేసిన సినీ తారలు

విశాలాంధ్ర-గుంతకల్లు: పట్టణంలో రైల్వే స్టేషన్ రోడ్ నందు శుభప్రదం షాపింగ్ మాల్ ప్రారంభోత్సవంలో సినీనటి తారలు ఐశ్వర్య రాజేష్, రితిక నాయక్ చేతుల మీదుగా శుభప్రదం మెగాస్టార్టింగ్ ఘనంగా శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గుంతకల్ పట్టణంలో సరసమైన ధరలకు 63 రూపాయల నుంచి వస్త్రాలు లభిస్తాయని ప్రతి ఒక్కరూ దీపావళి పండుగ సందర్భంగా షాపింగ్ మాల్ సందర్శించి వస్త్రాలు కొనుగోలు చేయాలని అన్నారు. శుభప్రదం మేనేజింగ్ డైరెక్టర్ అలక సత్యనారాయణ అలియాస్ సత్తిబాబు, డైరెక్టర్ ప్రసాద్, వైఎస్ఆర్పిపి మున్సిపల్ చైర్పర్సన్ ఎన్ భవాని, టిడిపి అనంతపురం జిల్లా డాక్టర్ సెల్ అధ్యక్షులు డాక్టర్ హిమబిందు,బిజెపి నాయకులు హరిహరనాథ్, ఎంబీఏ కాలేజ్ కరస్పాండెంట్ ఓంకారప్ప, అనంతపురం వైఎస్ఆర్పిపి జిల్లా ఉపాధ్యక్షురాలు వై.నైరుతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ నగర్‌కు వెళ్లిన ఆదర్శ రైతుల

విశాలాంధ్ర-ఉరవకొండ: ఆత్మ (అగ్రికల్చరల్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ) సహకారంతో జై కిసాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మొదటి విడతలో భాగంగా ఉరవకొండ నియోజకవర్గంలో గ్రామానికి ఒక ఆదర్శ రైతుని ఎన్నిక చేసుకొని 24 గ్రామాల నుంచి ఒక్కొక్క ఆదర్శ రైతును ఈ ఎక్స్పోజర్ విజిట్ కు తీసుకెళ్లడం జరుగుతుందని జై కిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు నాగమల్లి ఓబులేష్ తెలిపారు. ఒకరోజు వ్యవసాయ యంత్ర శిక్షణలో భాగంగా గార్లదిన్నె మండలం ట్రాక్టర్ నగర్‌లో యంత్ర పరికరాల నిర్వహణ, వ్యవసాయ సాంకేతికతతో నడిచే పద్ధతులను ప్రోత్సహించడానికి పరిశోధన, విస్తరణ రైతులను ఏకీకృతం చేయడం ద్వారా వ్యవసాయ విస్తరణ సేవలను వికేంద్రీకరించడం ఆత్మ లక్ష్యమని ఓబులేష్ తెలిపారు. ఇటువంటి రైతులకు శిక్షణ తరగతులు నిర్వహించటానికి జై కిసాన్ ఫౌండేషన్ను సంప్రదించినందుకు ప్రాజెక్టు డైరెక్టర్ పద్మలతకు, ఏవో నరసింహులు ధన్యవాదాలు తెలిపారు. ఫౌండేషన్ సభ్యులు నాగమల్లి అక్రాంత్ ఋషి, పాల్గొన్నారు.

క్రీడాకారులు క్రీడా జీవితాన్ని మెరుగుపరచుకోవాలి

విశాలాంధ్ర-తాడిపత్రి: క్రీడాకారులు క్రీడా జీవితాన్ని మెరుగుపరుచుకోవాలని ఎంఈఓ నాగరాజు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని జెసి. దివాకర్ రెడ్డి ఇంటి వద్ద ఉన్న హైస్కూల్ ప్రాంగణంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి శైలజ అధ్యక్షతన స్కూల్ బాల బాలికల వాలీబాల్ మండల స్థాయి క్రీడా పోటీల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ శివయ్య, ఎంఈఓ నాగరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఈఓ నాగరాజు, సీనియర్ పి.డి. శివయ్య మాట్లాడుతూ క్రీడాకారులు ఉన్నత విలువలతో తమ క్రీడా జీవితాన్ని మెరుగుపరచుకోని, క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి తమ నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలని క్రీడాకారులకు సూచించారు. ఈ పోటీలలో బాలుర విభాగంలో ప్రథమ స్థానం రిషి వాలీ పాఠశాల, ద్వితీయ స్థానం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎర్రగుంటపల్లి నిలిచాయి. డివిజన్ స్థాయిలో బాల బాలికల వాలీబాల్ జట్టును ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల క్రీడాకారులు, మండల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కోఆర్డినేటర్ పకీరప్ప ఉపాధ్యాయులు రామ్మోహన్ రెడ్డి, ప్రతాప్, పీడీలు ఎన్. కేశవమూర్తి, పల్లవి, ప్రియ, అబ్రహం, గణేష్ పాల్గొన్నారు.

జీఎస్టీతో పారిశ్రామిక వృద్ధి

విశాలాంధ్ర - జేఎన్టీయూఏ : జీఎస్టీతో పారిశ్రామిక వృద్ధి, వినియోగదారుల వృద్ధికి తోడ్పాటున అందిస్తుందని శ్రీ బాలాజీ పీజీ కళాశాల (ఎంబీఏ) ప్రిన్సిపల్ డా.ఎం.సుబ్బారావు, డా.వి.మురళీశర్ పేర్కొన్నారు. కళాశాలలోని సెమినార్ హాల్లో సూపర్ జీఎస్టీ , సూపర్ సేవింగ్స్ పై అవగాహన సదస్సును నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పారిశ్రామిక రంగంలో సవాళ్లు, జీఎస్టీ స్లాబులు, కామర్స్ రంగంలో ఉన్న ఉజ్వల్ అవకాశాలను ఎలా కైవసం చేసుకోవాలో అంశాలను క్లుప్తంగా వివరించారు. ఈ సేమినార్ కార్యక్రమంలో విభాగాధిపతి ఎస్.రాఘవేంద్ర,అధ్యాపకులు పి.ఉమేష్, జి.శివకుమార్, ఎస్. ఆయిషా, ఎం.సుమలత, ఎస్కే.యెర్రిశ్వామి, సి.కీర్తనా, బి.సునీత, ఉ.హరికా పాల్గొన్నారు.

సర్పంచ్‌కు సన్మానం

విశాలాంధ్ర- ఉరవకొండ: వజ్రకరూరు మండలం చాబాల గ్రామంలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో పునర్ నిర్మించిన వన్నూరు స్వామి దర్గాను శుక్రవారం గ్రామ పెద్దలు కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు అనంతరం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మల్లెల జగదీష్ ను గ్రామపంచాయతీ కార్యదర్శి నాగరాజును దర్గా కమిటీ సభ్యులు శివలింగప్ప తదితరులు ఘనంగా సన్మానించారు.